



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
అక్టోబరు 11, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




నాలుగు వారాల్లోగా

## బదులివ్వండి

::: కశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కేంద్రానికి సుప్రీం ఆదేశం



బసవతారకం ఆసుపత్రి వద్ద

## హైడ్రా కూల్చివేతలు

# 50% అయితే ఓకే!

**'స్థానిక' పోరుపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు సూచన**

**ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 9, 41, 42 నిలిపివేత**

**సర్కార్ ఉత్తర్వులు సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం**

**మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించడానికి వీలులేదు**

**పూర్తిస్థాయిలో మెరిట్స్‌లోకి ఇప్పుడే వెళ్లడం లేదన్న న్యాయస్థానం**

పెంచిన 17% సీట్లను ఓపెన్ కేటగిరీగా పేర్కొని ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచన

శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీ విడుదల

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని హైకోర్టు సీజే ధర్మాసనం నిలిపివేసింది. దీంతో పాటు మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం%-%2018లో రిజర్వేషన్లను మారుస్తూ సెప్టెంబర్ 26న జారీ చేసిన జీవో నంబర్ 41, 42పై కూడా స్టే విధించింది. ప్రస్తుతానికి తాము పూర్తిస్థాయిలో మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని తెలిపింది. వికాస్ కిషన్‌రావ్ గవాలీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని నిర్దేశించిందని, దీన్ని పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోలను ఈ కోర్టు నిలిపివేసినందున, రాష్ట్ర ఎన్నికల సంఘం పెంచిన 17 శాతం సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవచ్చని తేల్చిచెప్పింది. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీని విడుదల చేసింది.

**ఓపెన్ కేటగిరీగా నోటిఫై చేయండి..**

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున ప్రక్రియలో జోక్యం చేసుకోవద్దన్న వాదనలు తమ ముందుకు వచ్చాయని.. వాదనలు ప్రాథమిక దశలోనే ఉన్నందున.. గతంలో రాహుల్ రమేశ్‌వాఘ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆధారపడుతున్నామని చెప్పింది. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం ట్రిపుల్ టెస్ట్‌ను పాటించపోతే, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసే పరిస్థితి లేకుండా, పెంచిన దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి ఎన్నికలు నిర్వహించాలని



ఈసీకి సూచించింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవాలని, స్థానిక ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని ఈ కోర్టు భావించడం లేదని చెప్పింది. రిజర్వేషన్ల పెంపు జీవోను నిలిపివేసినందున ఆ మేరకు మార్పు మాత్రమే సూచిస్తున్నామని స్పష్టం చేసింది.

**కింకర్తవ్యం..!?**

జీవో నంబర్ 9పై హైకోర్టు స్టే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లాలు. న్యాయ నిపుణులు, ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సంప్రదింపులు అధికార, ప్రతిపక్షాల పరస్పర విమర్శలు.. రాజుకుంటున్న రాజకీయ వేడి హైదరాబాద్: బీసీలకు 42% కోటా జీవోపై హైకోర్టు స్టే విధించడంతో మున్ముందు ఏం జరుగుతుందోనన్న చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. అసలు రాష్ట్రంలోని

(మిగతా 2వ పేజీలో)



## ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు తెలుసుకోవాలి...

- వెంటనే ఎన్నికలు జరిపించాలి: ఈటల రాజేందర్
- బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తామన్న ఈటల
- తమిళనాడులో రిజర్వేషన్లను అధ్యయనం చేసి రావాలని చెప్పానన్న ఈటల
- ప్రజలను గోల్‌మాల్ చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఈటల



## కోర్టు ఆదేశాలంటే లెక్కలేదా?

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తీరుపై హైకోర్టు ఆగ్రహం

నాగారం భూముల్లో నిర్మాణాలు చేపడుతుంటే ఏం చేస్తున్నారంటూ నిలదీత

వారంలోగా రిపోర్టు ఇవ్వాలని ఆదేశంబీ ఇదే చివరి అవకాశమని స్పష్టీకరణ



# మరియా కొరినా మచాడోకు 2025 నోబెల్ శాంతి బహుమతి... ట్రంప్ కు తీవ్ర నిరాశ

- 2025 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి ప్రకటన
- వెనిజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోకు అత్యున్నత పురస్కారం
- నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ఆమె చేస్తున్న పోరాటానికి గుర్తింపు
- ప్రజాస్వామ్య హక్కుల కోసం అలుపెరగని కృషి చేస్తున్నారని కమిటీ ప్రశంస
- ప్రాణహాని ఉన్నా దేశం విడిచి వెళ్లని ఆమె ధైర్యాన్ని కొనియాడిన నోబెల్ కమిటీ
- ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెచ్చి, శాంతియుత మార్పు కోసం కృషి చేస్తున్నారని వెల్లడి

2లో

# భాగ్యనగరంలో ఎకరం భూమి రూ. 177 కోట్లు

హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న భట్టివిక్రమార్క

ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి



# అంజన్ అలక.. బుజ్జగింపు!

- జూబ్లీహిల్స్ టికెట్ దక్కకపోవడంతో ఆగ్రహం.. స్థానికుడే అభ్యర్థి అన్నది వంక మాత్రమే
- కామారెడ్డి, మల్కాజిగిరిలో స్థానికేతరుడు పోటీ చేయలేదా?
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎక్కడైనా పోటీ చేయొచ్చు: అంజన్‌కుమార్
- వెంటనే అంజన్ కార్యాలయానికి మీనాక్షి, మంత్రులు పొన్నం, వివేక్ బుజ్జగింపు.. మెత్తబడ్డ అంజన్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక.. ఆశావహులను అసంతృప్తికి గురిచేసింది. తమకు టికెట్ దక్కనందుకు వారు అలకబూనడంతో అధిష్ఠానం ప్రతినిధులు రంగంలోకి దిగి బుజ్జగించాల్సి వచ్చింది. ప్రధానంగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అలకబూనడం పార్టీని ఆందోళనకు గురి చేసింది. తనకు టికెట్ దక్కకపోవడంపై శుక్రవారం ఉదయం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అంజన్‌కుమార్.. కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానంటూ బాంబు పేల్చారు. దీంతో అప్రత్తమైన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్

(మిగతా 2వ పేజీలో)



# గోషామహాల్ ఎమ్మెల్యే రాజసింగ్‌పై కఠినచర్యలు తీసుకోవాలి

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ : మహ్మద్ ప్రవక్త పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ముస్లింల మనోభావాలు గాయపరచిన గోషామహాల్ బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ పై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జమియత్ - ఏ - ఉలేమా, ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో స్థానిక సిఐ పి వెంకట్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత పెద్ద ముఫ్తి జావిద్ హుస్సేన్ మాట్లాడుతూ భారత దేశం శాంతికి చిహ్నం లాంటిదని, మత సామరస్యానికి నిలయం అని పేర్కొన్నారు. రాజకీయ లబ్ది కోసం మత చిచ్చు పెట్టి, తాత్కాలిక ప్రయోజనాలు పొందొచ్చు తప్ప అవి శాశ్వతంగా ఉండవన్నారు. మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు మమ్ములను బాదించాయని, ఈ వ్యాఖ్యలు బేషరతుగా ఉపసంహరించుకోవాలని, అదేవిధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై హిందూ ముస్లిం ల మధ్య విభేదాలు సృష్టించే వారిపై కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందులో భాగంగానే దేవరకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, ఇస్లాయే ముఆశరా కమిటీ అధ్యక్షులు ఖాజమైనుద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్, యండి అలీముద్దీన్, యండి కమాల్, యండి అతీఖ్,యండి జాఫర్ ఖాన్, మహ్మద్ సైఫ్, ఇలియాస్ బాబా, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం వార్షికోత్సవాలు

మిర్యాలగూడ అక్టోబర్ 10:-(వార్తమిర్రర్) : మండల ప్రజా పరిషత్తు మీటింగ్ హాలులో సమాచార హక్కు చట్టం 2005 వేడుకలు వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఏపిఎం, గ్రామ ప్రజలకు మిర్యా లగూడ ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ వివరించారు. సమాచార హక్కు చట్టం 2005దేశంలో అమలులోకి వచ్చిందన్నారు. అక్టోబర్ 12 నాటికి 20 సంవత్సరాలు పూర్తవుతుందని, పౌరులలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలని పారదర్శకత పౌరుల భాగస్వామ్యం, సుపరిపాలనను ప్రోత్సహించడానికి చట్టం ఉపయోగిస్తుందని ప్రజా ప్రయోజనంగా దీనిని పరిగణించాలని, పారదర్శకత ప్రజాస్వామ్యం పనితీరు ఇది తెలియజేస్తుందని, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి 30 రోజులలో సమాచారం అందజేయాలన్నారు. పౌరులు తెలుగు భాషలో ఒక పేపర్ పైన పది రూపాయల స్టాంపు అతికించి వారు కోరిన సమాచారాన్ని రాసి సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికీ పంపించాలన్నారు దానికి సంబంధిత అధికారి 30 రోజులలో సమాధానం సమర్పించవలసి ఉంటుందన్నారు. పౌర సమాచార అధికారి ఇచ్చిన సమాచారం సంతృప్తికరంగా లేకుంటే తప్పుదారి పట్టించేదిగా ఉంటే అసత్యమని భావిస్తే చెల్లించమని కోరిన రుసుము సహేతుకమనిపిస్తే మొదటి అప్పీలు అధికారికి దాఖలు చేయాలని ఎంపీడీఓ శర్మ తెలిపారు.






## 47వ ఆల్ ఇండియా రైల్వే కబడ్డీ (మహిళల) ఛాంపియన్‌షిప్‌పోటీలో

# విజేతగా నిలిచిన దక్షిణ మధ్య రైల్వే మహిళల కబడ్డీ జట్టు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 10 ....దక్షిణ మధ్య రైల్వే జట్టు 25-19 తేడాతో సౌత్ ఈస్టర్న్ రైల్వేను ఓడించింది శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో, దక్షిణ మధ్య రైల్వే మహిళల జట్టు సౌత్ ఈస్టర్న్ రైల్వే ను ఓడించి 47వ ఆల్ ఇండియా రైల్వే మహిళా కబడ్డీ టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. ఈ పోటీలో చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ 3వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరై దక్షిణ మధ్య రైల్వే మహిళా జట్టుకు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందజేశారు. జట్లకు పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. జనరల్ మేనేజర్ విజేతలను అభినందించారు మరియు అన్ని జట్ల క్రీడా స్ఫూర్తి మరియు నిజాయితీని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ మరియు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్/స్టోర్స్ అండ్ వర్క్‌షాప్ పి. కోటేశ్వరరావు బీ హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, విభాగాల ప్రధాన అధిపతులు, ఇతర సీనియర్ రైల్వే అధికారులు, క్రీడా సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. ఈ సంవత్సరం, మొత్తం తొమ్మిది జట్లు - సౌత్ ఈస్టర్న్ రైల్వే, ఈస్టర్న్ రైల్వే, వెస్టన్ రైల్వే, సెంట్రల్ రైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, నార్త్ ఈస్టర్న్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే మరియు ఆతిథ్య దక్షిణ మధ్య రైల్వే - లీగ్-కమ్-నాకౌట్ ప్రాతిపదికన అక్టోబర్ 07 నుండి 10 వరకు నిర్వహించిన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాయి.



## మరియా కొరినా మచాడోకు

# 2025 నోబెల్ శాంతి బహుమతి... ట్రంప్‌కు తీవ్ర నిరాశ

ప్రపంచవ్యాప్తంగా శాంతి కోసం కృషి చేసే వారికి అందించే అత్యున్నత పురస్కారం, 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతిని నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనిజులాలో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడో ఈ అత్యున్నత గౌరవానికి ఎంపికయ్యారు. దేశంలో పెరిగిపోతున్న నియంతృత్వ చీకట్లలో ప్రజాస్వామ్య జ్యోతిని వెలిగిస్తూ, లక్షలాది మందికి ఆశాకిరణంగా నిలుస్తున్న ఆమె ధైర్యానికి, శాంతియుత పోరాటానికి ఈ బహుమతి ఒక గుర్తింపు అని నోబెల్ కమిటీ అభివర్ణించింది. వెనిజులాలో నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్యం వైపు శాంతియుత పరివర్తన కోసం, ప్రజల హక్కుల కోసం మరియా కొరినా మచాడో చేస్తున్న నిరంతర కృషిని కమిటీ ప్రత్యేకంగా ప్రశంసించింది. ఒకప్పుడు లాటిన్ అమెరికాలో సంపన్నమైన, ప్రజాస్వామ్య దేశంగా ఉన్న వెనిజులా, నేడు క్రూరమైన, అధికార దాహంతో నిండిన ప్రభుత్వ పాలనలో తీవ్రమైన మానవతా, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. దేశంలోని ఉన్నత వర్గాలు సంపదను పోగేసుకుంటుంటే, మెజారిటీ ప్రజలు తీవ్ర పేదరికంలో మగ్గుతున్నారు. దప్రభుత్వ హింసా యంత్రాంగం సొంత పౌరుల పైనే ప్రయోగిస్తుండటంతో, ఇప్పటివరకు దాదాపు 80 లక్షల మంది దేశం విడిచి పారిపోయారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, విడిపోయిన ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో మచాడో కీలక పాత్ర పోషించారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు, ప్రాతినిధ్య ప్రభుత్వం అనే ఉమ్మడి లక్ష్యం కోసం ఆమె అందరినీ ఏకం చేశారని కమిటీ కొనియాడింది. గత 20 ఏళ్లుగా మచాడో ప్రజాస్వామ్య ఉద్యమంలో చురుగ్గా ఉన్నారు. స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం ఆమె స్థాపించిన 'సుమేట్' అనే సంస్థ ద్వారా "తుపాకీ తూటాల కన్నా బ్యాలెట్ ఓట్లే ముఖ్యం" అనే నినాదంతో ఆమె ప్రజలను చైతన్యపరిచారు. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం, మానవ హక్కులు, ప్రజా ప్రాతినిధ్యం కోసం ఆమె గొంతుకను బలంగా వినిపించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆమె అభ్యర్థిత్వాన్ని అధికార ప్రభుత్వం అడ్డుకున్నప్పటికీ ఆమె వెనక్కి తగ్గలేదు. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఎడ్మండో గొంజాలెజ్ ఉర్రుటియాకు మద్దతు ప్రకటించి, ఆయన గెలుపు కోసం పనిచేశారు. ఆ ఎన్నికల్లో ప్రభుత్వ రిగ్గింగ్‌ను అడ్డుకునేందుకు ఆమె నాయకత్వంలో లక్షలాది మంది వాలంటీర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కాపలా కాశారు. వేధింపులు, అరెస్టులు, చిత్రహింసలు తప్పవని తెలిసినా వారు ధైర్యంగా నిలబడ్డారు. ప్రతిపక్షాలు స్పష్టమైన మెజారిటీతో గెలిచాయని ఆధారాలతో సహా నిరూపించినా, అధికార ప్రభుత్వం ఫలితాలను అంగీకరించకుండా అధికారాన్ని అంటిపెట్టుకుని కూర్చుంది. ప్రాణాలకు తీవ్రమైన ముప్పు ఉన్నప్పటికీ, దేశం విడిచి వెళ్లకుండా రహస్యంగా ఉంటూనే తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారని నోబెల్ కమిటీ పేర్కొంది. అధికార శక్తులు విజృంభిస్తున్న తరుణంలో, మరియా కొరినా మచాడో వంటి స్వేచ్ఛా సంరక్షకులను గుర్తించడం చాలా కీలకమని కమిటీ అభిప్రాయపడింది.





## అధైర్య పడొద్దు నీ చదువుకు అండగా నేనుంటానని ధైర్యాన్ని నింపిన ఈ ఎల్‌వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్న గ్రామానికి చెందిన భీమనపల్లి కావ్య నీట్ పరీక్షలో 393 వ ర్యాంకు సాధించినప్పటికీ ఎంబిబిఎస్ చదవడానికి తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేవని ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లడంతో తాను చలించిపోయి చదువు కు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదని ఈ ఎల్ వి భాస్కర్ భీమనపల్లి కావ్యకి తన చదువుని కొనసాగించడానికి అండగా ఉంటానని లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తూ అలాగే భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయాన్ని అందించడంలో అందుబాటులో ముందుంటానని తెలిపి చదువులో రాణిస్తున్న భీమనపల్లి కావ్యకి అభినందనలు తెలుపుతూ అలాగే భవిష్యత్తులో మంచి డాక్టర్ అయి సమాజానికి తన వంతు సేవ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, సభ్యులు బండమీద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయికి జిల్లా జట్టుల ఎంపిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 10 : ఉమ్మడి నల్గొండ జిల్లా ( సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి) 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర సెలక్షన్స్ అండర్ 14 ,17 మరియు 19 మల్కంబ్ క్రీడల జిల్లాస్థాయి ఎంపిక త్రినిటీ పాఠశాల యందు ఉత్సాహంగా త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఉజ్జని మంజుల విద్యాసంస్థల చైర్మన్ కేవీ బి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గురువా రావు,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కే దశరథ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పీఈటి అసోసియేషన్ కార్యదర్శి పి కృష్ణమూర్తి గౌడ్,మండల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ కే లింగయ్య, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ రెండు రాష్ట్రాల కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, వ్యాయామశిక్షకులు శోభ బిక్కు నాయక్,ముదావత్ గోపాల్ కిరణ్,వెంకటేష్, నరేష్,హిందూ మంజుల, పాఠశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అండర్ 14 ,17,19 విభాగాలకు రాష్ట్రస్థాయి పోటీలకు ఒక్కొక్క విభాగానికి 12 చొప్పున బాల బాలికలను ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రస్థాయి మల్కంబ్ పోటీలు చౌటుప్పల్ మండలంలో వచ్చేనెల త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగుతాయని ఈ పోటీలకు రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల భాగస్వామ్యం ఉంటుందని. ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి దశరథ రెడ్డి గారు ప్రకటనలో తెలియజేశారు...



## ఆలగడపలో పోషణ మాసం గర్భిణీలకు అవగాహన

మిర్యాలగూడ , అక్టోబర్ 10:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసంలో భాగంగా సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో ఆలగడప సెక్టార్ పరిధిలోని కొత్తగూడెం -1 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సూపర్వైజర్ ఎస్.రాధిక మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు 0 నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలున్న ఇల్లు, గర్భిణీల గృహ సందర్శన చేసి ఇంట్లో ఉన్న పురుషులకి గర్భిణీలకు ఎలాంటి సపోర్ట్ ఇవ్వాలో వివరించాలన్నారు . కొత్తగూడెం పల్లె దవఖాన ఏంఎల్హెచ్పి శిరీష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకుని రక్తహీనతకు గురికాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా ఉండాలన్నారు. పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత తీసుకునే ఆహారం త్రాగునీరు శుభ్రంగా ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. చుట్టూ ఉన్న పరిసరాలు వంట పాత్రలు తీసుకునే ఆహారము త్రాగే నీరు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పూలమ్మ, పద్మ, సోనీ, ఆయమ్మ యలమంద, ఆశ కార్యకర్తలు పద్మ, సునీత, గర్భిణీలు బాలింతలు, లబ్ధి దారులు పాల్గొన్నారు.



## పోషణ మాసం సందర్భంగా అవగాహన..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 10 : రాయికల్ మండలంలోని వడ్డేలింగాపూర్ గ్రామంలో 1వ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో అనుబంధాహార ప్రదర్శన పోషన్ వాటిక గర్భిణీ స్త్రీల వాటిపైన తల్లులకు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు రోజు ఆహారంలో తీసుకోవాలని, అనుబంధాహారం ప్రాముఖ్యత గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు..గర్భిణీ స్త్రీలు వారు తీసుకునే జాగ్రత్తలు ఆహారము ఆరోగ్యము బరువు రక్తహీనత రోజు ఆహారంలో తీసుకునే ఆహార పదార్థాల పైన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే ఆరపదార్థాలు రోజు ఆహారం లో తీసుకునవలసినని మరియు రాగులు, సజ్జలు ఆర్కలు అండ్ కొర్ర లు, జొన్నలు ఆహారంలో తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాలకుర్తి గంగజల, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, ఏఎన్ఎం దేవలక్ష్మి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు..



## అర్కల కామేష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి..

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 :మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి వారి జన్మదినము సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గము బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ని శ్రీనగర్ కాలనీలోని వారి నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది.ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మరియు కార్తీక్ రెడ్డి కామేష్ రెడ్డి ని ఘనంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ.రామన్ యాదవ్ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎలమేటి సుమంత్ రెడ్డి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.




## ఫిర్యాదు చేస్తే గాని పట్టించుకోరా..

## మూడు రోజులు నుండి పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు ...

### పళ్ళుసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

### ఆవేద వ్యక్తం చేస్తున్న స్థానికులు....

సమస్యకు పరిష్కారం.. కృతజ్ఞతలు తెలిపిన

శ్రీనివాస్ గౌడ్... మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలో గుట్టల బేగంపేట్ లో గత మూడు రోజుల నుండి డ్రైనేజీ నిండి పొంగిపొర్లుతున్న పట్టించుకున్న నాధుడే లేరని శ్రీనివాస్ గౌడ్ స్థానికులు దృష్టికి తెచ్చారు, శుక్రవారం నాడు సమస్య స్థలానికి చేరుకొని అక్కడ ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు, తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి , సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోమని కోరడం జరిగింది. స్పందించిన అధికారులు కొద్ది సమయం లోనే, చర్యలు చేపట్టి, పరిష్కరించి నందుకు అధికారులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.




## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ శుభాకాంక్షలు....

### తెలిపిన మాదాపూర్ డివిజన్ వాసులు.....

మాదాపూర్ వార్త మిర్రర్ : బి సి బిడ్డ నవీన్ యాదవ్ కి కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే పార్టీ టికెట్ కేటాయించిన సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ డివిజన్ కి చెందిన వాసులు నవీన్ యాదవ్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల ముద్దుబిడ్డ నవీన్ యాదవ్ కు కాంగ్రెస్ హై కమాండ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే పార్టీ టికెట్ కేటాయించడం సంతోషదాయకం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బిసి బిడ్డకు నవీన్ యాదవ్ కి ఎమ్మెల్యే టికెట్ కేటాయించడం గొప్ప విశేషం. చిన్న శ్రీశైలం యాదవ్ సుపుత్రుడైన నవీన్ యాదవ్ ఇంతకుముందు కూడా ఎమ్మెల్యేకు పోటీ చేయడము జరిగింది సామాజిక సేవలో తన నియోజకవర్గానికి చేసిన సేవలు చిన్న శ్రీశైలం యాదవ్ , పుత్రుడైన నవీన్ యాదవ్ కి ప్రజా బహుళ్యం లో మంచి పేరు ఉంది బీసీ ఉద్యమ సందర్భంగా జరుగుతున్న ఈ ఎన్నిక అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం. ముస్లిం సోదరులందరూ కూడా తమ పూర్తి మద్దతు నవీన్ యాదవ్ కు ఉందని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూకల ప్రేమ్ కుమార్ యాదవ్, రామస్వామి , సురేష్, సర్దార్, అభిమానులు పాల్గొన్నారు.

## వైద్యా వాలంటీర్లకు అల్పహారం, భోజనం అందచేయండి....

### హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కోరిన శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది.....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పల్స్ పోలియే కార్యక్రమంలో భాగంగా అదివారం శేరిలింగంపల్లి మండల పరిదిలోని 136 పల్స్ పోలియే బూత్లలో పనిచేసే సిబ్బందికి అల్పా హారం, మాధ్యాహ్నం భోజనం అందచేయాలని శేరిలింగంపల్లి వైద్య సిబ్బంది హెూఫ్ పౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్కుమార్తో కోరారు. ఈ మేరకు వైద్యాధికారి ఉమాదీపక హెూప్ ఫౌండేషన్ ను విన్నవిస్తూ తయారు చేసిన వినతి పత్రంను వైద్య సిబ్బంది జె పాండు హెూఫ్ ఫౌండేషన్ కార్యాలయంలో కొంద విజయ్కుమార్కు అందచేశారు. శేరిలింగంపల్లి మండల పరిదిలోని మొత్తం 136 పల్స్ కేంద్రాలతో పాటు బస్టాప్లతో పాటు రైల్వే స్టేషన్ లలో సైతం పల్స్ పోలీయే అందించే సిబ్బంది సూమారు 700 పైగా ఉంటారని, సిబ్బందికి ఉదయం టిఫిన్లతో పాటు భోజనాలు అందచేయాలని కోరారు. పల్స్ పోలీయే కార్యక్రమంలో అశావార్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు పాల్గొనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

# మైపతి అరుణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### తుర్కపల్లి మండల లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీ




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి తుర్కపల్లి మండల అధ్యక్షులు మాలోతు రమేష్ నాయక్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి, కోయ, గుండు ల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుల మైపతి అరుణ్ యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద, మరియు లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాసలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ప్రజాస్వామ్యంలో ఏదైనా ఉంటే కోర్టులు లాండ్ ఆగని గౌరవించి సమస్యలను పరిష్కరించుకోవాలి కానీ వ్యక్తిగత తగదాలకు పోవద్దని రాజ్యాంగం సూచిస్తుంది దాన్ని అధిగమించి మదమెక్కి రాజకీయ నాయకుల ముసుగులో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, తుర్కపల్లి తుర్కపల్లి మండల అధ్యక్షులు మలోతు రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆటంకం...

### రాజకీయ ఉద్దేశంతోనే అడ్డగింత...

### బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి...

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం...




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...

బీసీ రిజర్వేషన్ అమలులో కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు.శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ లో సిపీఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదని చెప్పారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందని తెలిపారు. బిజెపియతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా తమ అనుకూలంగా ఉంటే జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, ప్రజా ప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముంగిట అనేక అవకాశాలు ఉన్నాయని, దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టుకు వెళ్లడమా..? కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడమా...?పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా...? లేకపోతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్ , దండెంపల్లి సరోజ, గాదే నరసింహ,పాక లింగయ్య, అద్దంకి నరసింహ ఊట్కూరి మధుసూదన్ రెడ్డి గుండాల నరేష్ కన్నెకంటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ - జిల్లా డీసీపీకి వినతిపత్రం అందజేసిన - లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిలంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, జిల్లాలో గ్రామాల్లో, పల్లెల్లో, మాదకద్రవ్యాల గురించి యువత చెడిపోతున్నారు, అలాగే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి కోయ గుండు ల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ గారు యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద, మరియు లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాసలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ప్రజాస్వామ్యంలో ఏదైనా ఉంటే కోర్టులు, లా అండ్ ఆర్డర్ నీ గౌరవించి సమస్యలను పరిష్కరించుకోవాలి, కానీ వ్యక్తిగత తగదాలకు పోవద్దని రాజ్యాంగం సూచిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అరుణ్ నాయక్,బొమ్మలరామారం మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్,గిరిజన విద్యార్థి బొమ్మల రామారం మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్, యువజన మండల అధ్యక్షుడు సుధాకర్ నాయక్,శంకర్ నాయక్, శివా నాయక్, మహేష్ నాయక్, హరి, పాల్గొన్నారు

# మియాపూర్ డివిజన్ బిజెపి యువమోర్చా కమిటీ సమావేశం..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ డివిజన్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ పార్టీ కార్యాలయంలో, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు డివిజన్ కమిటీలు, శక్తి కేంద్రాల ఏర్పాటు పూర్తి స్థాయి మోర్చా కమిటీలు (బి జె వై ఎం, ఓ బి సి, ఎస్టీ, ఎస్సీ, మహిళా) పూర్తిచేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా సెక్రెటరీ ,మియాపూర్ డివిజన్ ఇన్చార్జిగా మాణిక్ రావు హాజరై, అన్ని మోర్చా కమిటీలను సాంకేతికంగా పూర్తి చేశారు.అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జి ఎస్ టి తగ్గింపులపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం, రాబోయే రోజుల్లో పార్టీ ప్రతిష్టను పెంచడానికి కృషి చేయాలని పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్పార్టీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్ కుమారస్వామి, విజేందర్, పట్టాభిరామ్, ప్రభాకర్ రావు, పారానంది నాగులు, డి.చందు మియాపూర్ డివిజన్ ఉపాధ్యక్షులు అంజయ్య, సురేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి కోడెల్ ప్రసాద్మోర్చా అధ్యక్షులు: మన్యం బాలు, రవీందర్, మాధురి,ఇతర సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మియాపూర్ డివిజన్ లో పార్టీ కృషి, మోర్చా కార్యకలాపాలను సమగ్రతతో నిర్వహించడం, యువత, మహిళా ఓటర్లతో కూడిన ప్రజలలో అవగాహన సృష్టించడం, భవిష్యత్ ఎన్నికలలో ప్రాభావాన్ని పెంచడం లక్ష్యంగా ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు.

## బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో కలుషిత నీటి సమస్యపై - కమిషనర్‌కి వినతిపత్రం



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి, బడంగ్పేట్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు సంబంధించిన తీవ్రమైన సమస్యపై వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఏళ్లుగా ఆ ట్యాంక్‌కి మూత లేకపోవడంతో, విద్యార్థులు భోజనం చేసిన తర్వాత ఎంగిలి ప్లేట్లు, చేతులు కడిగే నీరు నేరుగా ట్యాంక్‌లోకి చేరి, మురికి వ్యర్థాలతో నీరు పూర్తిగా కలుషితమైపోయింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, ట్యాంక్ శుభ్రపరచడం, కొత్త మూత ఏర్పాటు చేయడం కోసం బలంగా డిమాండ్ చేశాము.ఈ సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బడంగ్పేట్ ప్రజలు కలుషిత నీరు తాగి బాధపడుతున్నా, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇప్పటికీ మౌనం వహించడం విచారకరం. ఎన్నిసార్లు మీడియాలో సోషల్ మీడియాలో ఈ సమస్యను ప్రస్తావించినా చర్యలు కనిపించలేదు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కూడా కేవలం ఓటు రాజకీయాలేనా? ఒక వర్గం కోసం మాత్రమే మీరు పని చేస్తున్నారా? అని సూటిగా ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి, బడంగ్పేట్ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున ఘాటుగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ కొంత మురళీధర్ రెడ్డి బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్ పాల్గొన్నారు



## సుర్కంటి అశోక్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ ముత్యాలమ్మ లారీ యూనియన్ సభ్యులు

### 25 వేల ఆర్థిక సహాయం అందించిన శేరి గూడెం లారీ యూనియన్ సభ్యులు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి హయత్ నగర్ గ్రీన్ ఫుడ్ కాలనీలో ప్రమాదవశాత్తు వాటర్ సంపులో పడి మృతి చెందిన సుర్కంటి అశోక్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు 25వేల ఆర్థిక సహాయం అందించిన సేరిగూడెం శ్రీ ముత్యాలమ్మ లారీ యూనియన్ సభ్యులు మడుపు రంగారెడ్డి, గుండు ప్రతాపరెడ్డి, గుండు ప్రభాకర్ రెడ్డి, ఏనాల తిరుమలరెడ్డి, ఎలిమినేటి లింగారెడ్డి, కొల్లూరి లింగస్వామి, వర్ధ%శీ% నరసింహ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పై చిత్తశుద్ధి లేదు.

### - బీజేపీ నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ హైకోర్టు ఇటీవల స్థానిక ఎన్నికలపై ఇచ్చిన స్టే తీర్పు బడుగు బలహీన వర్గాలకు, ముఖ్యంగా బీసీలకు తీవ్రంగా అన్యాయం చేసిన తీర్పుగా మారిందని బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇటీవల పదిహేను రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా స్థానిక స్థాయి నాయకులలో ఆందోళన నెలకొంది. అసలు ఈ గందరగోళానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని డిక్లరేషన్ చేసిన వారు, అమలులో మాత్రం చేతులెత్తేశారు" అని ఆరోపించారు.బీజేపీ మొదటి నుంచీ బీసీ హక్కుల కోసం పోరాడుతోందని, అసెంబ్లీ మరియు కౌన్సిల్‌లో కూడా మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి, నిజాయితీ, కమిట్మెంట్ లేకపోవడంతో ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు."కాంగ్రెస్ పార్టీ కొత్తది కాదు, రేవంత్ రెడ్డి కూడా కొత్త నాయకుడు కాదు. అయినా, అనుభవజ్ఞులైన పార్టీ ఇంత మూర?ంగా వ్యవహరిస్తుందని ప్రజలు ఊహించలేదు. బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర పరిధిలోని విషయం కాకుండా రాజ్యాంగసవరణకు సంబంధించిన విషయం. అయినప్పటికీ 42 శాతం రిజర్వేషన్ల వాగ్దానం చేసి, తరువాత వెనక్కి తగ్గడం ప్రజలను మోసం చేయడమే" అని తీవ్రస్థాయిలో విమర్శించారు.



## శ్రీకనకదుర్గ కాళిమాత ఆలయంలో అమ్మవారి చీరల వేలం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయంలో అమ్మవార్లకు భక్తులు సమర్పించిన చీరలను ఆలయ నిర్వహణ కమిటీ సభ్యుల అద్వర్యంలో శుక్రవారం తేది రోజు నుండి 13-10-2025 సోమవారం వరకు భక్తులు ఖరీదు చేసుకోవడానికి ఆలయ ప్రాంగణంలో అందుబాటులో ఉంటాయని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి చీరలను కొనుగోలు చేసుకోవచ్చునని అలాగే అమ్మవారి ఆశీస్సులను అందుకోగలరని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు రాచమల్ల కృష్ణ పటేల్ ఈ సందర్భంగా తెలియజేశారు.



## కల్వకుర్తిలో బీసీ సంఘాల ధర్నా

కల్వకుర్తి, అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని బీసీ సంఘాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ, బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షుడు మేకల రాజేందర్ అధ్యక్షతన, శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట బీసీ సంఘాలు నిరసన ధర్నా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, బీసీ కులాల పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, "బీసీల హక్కులను రాజకీయ పార్టీలు నిజాయితీగా సమర్థించాలి. బీసీలకు న్యాయం జరిగేందుకు అఖిలపక్షంగా ఢిల్లీకి వెళ్లి వెంటనే 42 శాతం రిజర్వేషన్లు సాధించాలి" అని స్పష్టం చేశారు.బీసీలు ఎన్నో తరాలుగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ హక్కులను బలంగా సమర్థించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని, త్వరితగతిన నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాయని హెచ్చరించారు.రాబోయే రెండు, మూడు రోజులలో కల్వకుర్తిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, అందులో బీసీ సంఘాలు, బీసీ నాయకులు, బీసీ కులాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

# కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేయాలి



కల్వకుర్తి, అక్టోబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇప్పటికీ అసంపూర్ణంగానే ఉందని, ఇది ఎంతకాలం ఇంకా నిలిచిపోతుందో అర్థం కావడంలేదని కల్వకుర్తి ఎలివేషన్ జేఏసీ నాయకులు బండేలా రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పథకం నిర్మాణ పనులను తిరిగి వేగవంతంగా ప్రారంభించాలని కోరుతూ, ఆయా సమస్యల పై అధికారులు స్పందించాల్సిందిగా ఆర్డీవోకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ పథకం ఆలస్యానికి ప్రధాన కారణాలుగా కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యాన్ని, అలాగే ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని రామచంద్రా రెడ్డీ అన్నారు.కాలువల పై పడుతున్న గండ్లకు శాశ్వత పరిష్కారం అవసరమని, వాటి వల్ల నీటి సరఫరాకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు. రైతుల జీవనాధారంగా మారాల్సిన ఈ ప్రాజెక్టు పూర్తికావడం ఆలస్యమవుతోందని, తక్షణమే సమీక్ష జరిపి సంబంధిత చర్యలు తీసుకోవాలని కోరారు.

# గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై డీఎస్పీకి ఫిర్యాదు



మిర్యాలగూడ ,అక్టోబర్ 10:- (వార్త మిర్రర్) ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివసల్లంను అవమాన పర్చే, కించపర్చే అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక డి ఎస్పీ కె.రాజశేఖర్ రాజుకు జమైతే ఉలేమాయే హింద్ మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజసింగ్ వ్యాఖ్యల వల్ల ముస్లింల మనోభావాన్ని, మనస్సులను గాయపరచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఫిర్యాదు చేయడం ఆయన జైలుకు పోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కార్యక్రమంలో ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ మగ్దూమ్, నియోజకవర్గం అధ్యక్ష, సహాయ కార్యదర్శులు ముఫ్తి మొహమ్మద్ రియాజ్, మౌలానా మహమ్మద్ జావెద్, ముఫ్తి మొహమ్మద్ నజ్ముద్దీన్, ముఫ్తి మహమ్మద్ ఇస్హాక్ సలీం, రఫీయుద్దీన్, ఆశ్రఫ్, ఉబైద్, మాజీ కౌన్సిలర్ ఎండి.మొయిజ్, ఇలియాస్ ఖాన్, మహమూద్ అలీ, అల్తాఫ్ మస్జిద్ కమిటీ బాధ్యులు ఎంఎ.మతిన్, మహబూబ్‌అలీ బాబ, అహ్మద్ చావుష్ పాల్గొన్నారు.

# సర్వాయ్ పాపన్న స్ఫూర్తి ఆదర్శనీయం: కెఎల్ఆర్

### బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం.

### రిజర్వేషన్ల విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 : బహుజనుల ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మహేశ్వరం మండలం అమీర్ పేటలో ఓటచోరీ పై సంతకాల సేకరణలో భాగంగా తెలుగు చక్రవర్తి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని భూస్వాములు, జాగీర్ దార్లను ఎదిరించిన యోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.తెలంగాణ పౌరుషాన్ని మొఘల్ సామ్రాజ్యానికి చూపి గోల్కొండ కోటపై విజయపతాకం ఎగరేసిన సామ్రాట్ సర్దార్ జీ అన్నారు.ఆయన స్ఫూర్తితోనే బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు 42శాతం రిజర్వేషన్లు కల్పించారని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా పడ్డా పార్టీపరంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఇచ్చిన రిజర్వేషన్లలో వెనక్కి తగ్గబోమని కిచ్చెన్న స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన మూడు రోజుల శిక్షణ



మిర్యాలగూడ , అక్టోబర్ 10:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ ముగింపులో కోర్సు డైరెక్టర్, మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు, కోర్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు ఎఐ కృత్రిమ మేధస్సు, పైథాన్, ఆడినో, యునో కోడింగ్ ఆధారిత విద్యను అందించడం కోసం ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు విద్యాబోధనలో ఎంతగాను ఉపయోగపడుతుందన్నారు. పూర్వం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అప్పటి గురువులు పండ్లు, కాయగూరలు, జంతువులు, పక్షుల గురించి పాఠాలు చెప్పేప్పుడు పండ్లు, కాయగూరలను తెప్పించి వారికి చూపించేవారు. కూడికలు, తీసివేతలు చెప్పేప్పుడు గోలీలు, రాళ్లను తీసుకుని వివరించేవారు. అలా చెబితే పిల్లల మనసుకు హత్తుకుంటుందన్న అంచనాతో అప్పట్లో బోధన కొనసాగేది పుస్తకాలు వచ్చాక ఉపాధ్యాయులు విద్యార్థులకు బాగా వివరిస్తున్నా కొంతమంది పిల్లలు అర్థం చేసుకోలేకపోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు చదవడమే రావడం లేదన్నారు. వీటన్నింటి పరిగణలోకి తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రస్తుతం పిల్లల్లో డిజిటల్ పాఠాలు చూడటం, వినడంపై విద్యార్థులు చాల ఆసక్తి చూపించారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్ లు వై. మాధవి, డి.ఉమారాణి, పి. జ్యోతి, సువర్ణ గారలు వ్యవహరించారు. కార్యక్రమంలో గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణకాంత్ నాయక్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, తావూరియా, ఉపేందర్, ప్రశాంతి, సంతోష్, స్పందన, శ్రీనివాస్ రెడ్డి, పండిత్రెడ్డి, రాంరెడ్డి, సునంద, పార్వతి, నాగ లత,పద్మ, వెంకట మహేశ్వర్, శేఖర్ రెడ్డి,పుష్ప పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆటంకం

### రాజకీయ ఉద్దేశంతోనే అడ్డగింత

### బీసీ బిల్లు ఆమోదానికి కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి



మిర్యాలగూడ అక్టోబర్ 10:-( వార్త మిర్రర్)బీసీ రిజర్వేషన్ అమలుకోరే బిజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదని చెప్పారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందన్నారు. బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, ప్రజా ప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముందు అనేక అవకాశాలున్నాయని, దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టుకు వెళ్లడమా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమా, పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా, లేక పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి మండల కార్యదర్శి ఎం.రవినాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, చారి పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లలలో తీరని అన్యాయం , నిరసన గా 14న రాష్ట్ర బంద్....

### ఆర్ కృష్ణయ్య...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి అధ్యక్షుడు వల్లెపు మాధవరావు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజాసంస్థలు ఉద్యమ సంస్థల కుల సంఘాల నాయకులతో జరిగిన కార్యక్రమంలో రవికుమార్, చెరుకు సుధాకర్ , రాములు యాదవ్ తదితరులు ఈ నెల 14 న జరిగే రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయవలసింది విజ్ఞప్తి చేశారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకించడం దారుణం.

### తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, అక్టోబర్ 10.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, గవర్నర్‌కు బిల్లు పంపి జీవో నెంబర్ 9ను జారీ చేసింది. ఈ నిర్ణయం బీసీ సమాజానికి న్యాయం చేస్తుందని అన్ని వర్గాలూ ప్రశంసిస్తున్న వేళ, రెడ్డి జాగృతి సంఘం కోర్టును ఆశ్రయించడం తీవ్ర ఆగ్రహానికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు... జగిత్యాల జిల్లా కోరుట్లలో మాట్లాడుతూ ం "ఇది యావత్ బీసీ సమాజాన్ని అవమానించినట్లే భావించాలని ఆయన అన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ఏ బీసీ నాయకుడైనా, ఏ సంఘమైనా కోర్టుకు వెళ్లలేదు. 8% లేని వర్గాలకు 10% రిజర్వేషన్ ఇచ్చినా బీసీలు నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు 52% పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వగా, కక్షతో రెడ్డి జాగృతి కోర్టుకు వెళ్లడం దుర్మార్గం." అని విమర్శించారు.బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయని తెలిపారు."మండల కమిషన్ రిజర్వేషన్ల కోసం గతంలో ఏకతాటిపైకి వచ్చినట్లే, ఇప్పుడు కూడా అన్ని బీసీలు ఒకటై రిజర్వేషన్ హక్కుల కోసం మళ్లీ బరిలోకి దిగాలని. 52% ఉన్న బీసీలు ఐక్యమైతే, 10% లేని అగ్రవర్ణాలు ఇకముందు ఏ ఎన్నికల్లోనూ గెలవలేరని అన్నారు. బీసీల ఓట్లతో గెలిచిన అగ్రవర్ణ నాయకులు ఇప్పుడు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని దీనిని యావత్ బీసీ సమాజం గమనించాలి. అని బీసీ సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు.అయన వెంట బీసీ సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఖరీఫ్ లో రైతులకు ధాన్యం కొనుగోలులో ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ,అక్టోబర్ 10:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అగ్రికల్చర్ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూప్రస్తుత ఖరీఫ్ పంట గతంలో కంటే ఎక్కువగా పెరగడంతో అధికంగా ధాన్యం దిగుబడయ్యే అవకాశం ఉండటంతోధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే అగ్రికల్చర్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు అండగా ఉండాలని అదేశించారు.





## రోడ్డు మరమత్తులు చేపట్టిన జిహెచ్ఎంసీ సిబ్బంది....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి జోనల్ పరిధి సర్కిల్ 20 పరిధిలోని మంజీరా పైప్లైన్ రోడ్, వైట్ ఫీల్డ్, పలు ప్రాంతాల్లో వర్షాలతో దెబ్బతిని గుంతలుగా ఏర్పడిన రోడ్లను శుక్రవారం నాడు సర్కిల్ 20 జిహెచ్ఎంసీ ఎస్ ఈ విభాగం అధికారుల ఆదేశాలతో సిబ్బంది దెబ్బతిని గుంతలుగా ఏర్పడ్డ మంజీర పైపు లైన్ రోడ్డుతో పాటు శేరిలింగంపల్లిలోని వివిధ ప్రాంతాలలో గుంతలకు మరమత్తులు చేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ 20 సూపర్డెంట్ ఇంజనీర్ కె. శంకర్ నాయక్,మరియు సిబ్బంది పాల్గొన్నారు



## బోల్లేపల్లి అరవింద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన - బాత్క అశోక్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం అనాజిపురం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి అరవింద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనాజపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్క అశోక్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి హితుడు స్నేహితుడు అవుతాడు జాతి,మత పేద, ధనిక తారతమ్యం లేకుండా కొనసాగేదే స్నేహమని,జీవితంలో స్నేహ అనుబంధం అనేది చాలా ముఖ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో లీలం సుదర్శన్, మాన్కోల్ శివకుమార్, జనగాం స్వామి, బిట్టు వెంకటేష్, కొత్తపల్లి శివకుమార్, తదితరులు పాల్గొని బొల్లెపల్లి అరవింద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## శేరిలింగంపల్లి డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేత..

### నియామక పత్రాలు అందించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మసీద్ బండ ,కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కు సంబంధించిన వివిధ మోర్చాలను అధ్యక్షులను, జనరల్ సెక్రెటరీ నియమిస్తూ డివిజన్ అధ్యక్షుడు కిషోర్ ముదిరాజ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ ఎల్లేష్, మాజీ అధ్యక్షుడు రాజు శెట్టి కురుమల ఆధ్వర్యంలో నియామక పత్రం లను అందజేస్తూ బాధ్యతలు పొందిన ప్రతి ఒక్కరూ విధిగా ప్రజా సమస్యలపై పోరాడుతూ మీకు సంబంధించిన ప్రతి బూతులో దాదాపు 600 మందిని నేరుగా కలిసి వారికున్న సమస్యలను , ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తూ వారిని భారతీయ జనతా పార్టీ వైపు చూసే విధంగా ఆకర్షించాలని తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలుపుతూ.రేపు జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో శేరిలింగంపల్లి డివిజన్ కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని రవికుమార్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా విజయలక్ష్మి, మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాధవి , నాగమణి , వరలక్ష్మి , డివిజన్ జిఎస్ సత్యవాణి, బి జె వై ఎం ప్రెసిడెంట్ మహేష్, డివిజన్



ట్రెజరర్ ఆలకుంట అజయ్, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, వికాస్, భార్గవ్ విజయ్, వికాస్, గౌతమ్ గౌడ్, జి. ఎస్ అరవింద్ తదితరులని నియమించారు

## 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని ఓయూ విద్యార్థి సంఘాల డిమాండ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 10 ....తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్, దళిత్ బహుజన్ స్టూడెంట్స్ అసోసియేషన్ సంఘాలు సంయుక్తంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు ధర్నా నిర్వహించి, అనంతరం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ చట్టం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ చట్టం పట్ల హైకోర్టులో సవాళ్లు ఎదురవుతున్న పరిస్థితిలో, దీనిని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారానే శాశ్వత న్యాయరక్షణ లభిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పందించి, బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దళిత్ బహుజన్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ..."బీసీ రిజర్వేషన్‌పై కుట్రలు లేదా అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తే, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాలు ఒక్కటై ఉద్యమం చేపడతాయి. సామాజిక న్యాయం, రాజకీయ సమానత్వం కోసం తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడం తప్పనిసరి" అన్నారు.ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ షమీర్పేట్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టు




విచారణలకు ముందే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రక్షణ కల్పించాలి.ఇది బీసీల భవిష్యత్‌కు రక్షణ కల్పించే చారిత్రక నిర్ణయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగేశ్వరరావు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగల పాండు, మహాజనగలం వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్ మహాజన, ప్రజా గళం వ్యవస్థాపక అధ్యక్షులు కాంశిం,డి.బి.ఎస్.ఏ నాయకుడు శ్రీనివాస్,మహేష్,మరియు ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు ఆరవింద్, రాకేష్ దుత్త, శివ యాదవ్, అశ్విన్, లక్ష్మణ్, సూర్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహం ను ట్యాంక్ బండ్ మీద పెట్టాలి.. బీసీ ఎస్ఎఫ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 10 ...బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వాగ్గేయకారుడు, వైతాలీకుడు, తెలంగాణ బాండంగారం, కవి, రచయిత దివంగత మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ 9వ వర్ధంతి కార్యక్రమాన్ని ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఈ కార్యక్రమం బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉస్మానియా యూనివర్సిటీ పలు విద్యార్థి సంఘాలు నాయకులు హాజరుయినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముచ్చర్ల 1952 నాన్ ముల్కి, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం తో మొదలుకొని తెలంగాణ ఆవశ్యకతను తెలిపిన గొప్ప ఉద్యమం కారుడు ముచ్చర్ల అని వారు తెలిపారు. తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం ను తెలంగాణ ప్రజల మీద ఆంధ్ర పెత్తందారులు ఆధిపత్యం ను ఎండగట్టారు. పద్యాలతో, పాటలతో ప్రజలకు వారి ఆగడలను, అరాచకాలు ను, దోపిడీ ను కళ్ళకు కట్టినట్లు చూపిన ధీరశాలి అని వారు తెలిపారు.ముచ్చర్ల పంచాయతీ రాజ్ వ్యవస్థ ను బలోపేతం చేసిన గొప్ప మానవతావాది అని,వారు తెలిపారు. వారి యొక్క చరిత్ర ను పాలకులు బయటికి వెలికితీయకపోవడం చాలా బాధకరం, వారి యొక్క చరిత్ర ను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యంశాలలో పెట్టాలి అని, వారి యొక్క సాహిత్యం ను తెలంగాణ సమాజం కి తెలియజేయాలి అని వారు కోరారు. వారి పోరాట పటిమను, చరిత్ర ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారి యొక్క విగ్రహం ను ట్యాంక్ బండ్ మీద పెట్టాలి అని, వారి యొక్క ఉద్యమం స్ఫూర్తి తో కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును తమిళనాడు



రాష్ట్ర విధానం కొనసాగించి 9 షెడ్యూల్ లో పెట్టాలి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు పేర్ల బాలు, పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నర్సింహా, ఓయూ అంసా అధ్యక్షులు నామ సైదులు, టి ఎన్ బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి రవి కుమార్, జార్జి రెడ్డి పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్ బహుజన నాయకులు బాలు, టీ ఎస్ పి ఓయూ అధ్యక్షులు నూక మధు, ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకులు రాష్ట్ర నాయకులు ఉదయ్, అశ్వన్,ప్రమోద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంబడి అభిలాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గౌతమ్ , ముదిరాజ్ విద్యార్థి సంఘము నాయకులు కోలా శేఖర్, నవీన్, శంకర్, సురేష్, గిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ , అక్టోబర్ 10:-( వార్త మిర్రర్)

బిసి రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక రాజీవ్ చౌక్ వద్ద బిసి వ్యతిరేకుల దిష్టిబొమ్మను బిసి నేతలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ రిజర్వేషన్ వ్యతిరేకులు కుట్రలు పన్నుతున్నారని జనాభాలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేక కొంతమంది రెడ్డి జాగృతి సంస్థకు చెందిన నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం చాలా సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా బీసీల ఎంత ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని మేమేంతో మాకు అంత వాటాకై ఐక్యంగా ఉండకపోతే భవిష్యత్తులో బీసీలు వెనుకబడిపోతారన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకులని గ్రామాలలో తిరగనీయకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అంతే కాకుండా 100 సంవత్సరాల నుంచి ఇవ్వని బీసీ రిజర్వేషన్లు ఇప్పుడైనా ఇస్తారు అనుకున్నాం రిజర్వేషన్ల వ్యతిరేకులు ఉన్నంతకాలం మనకు రిజర్వేషన్లు దక్కేలా లేవు బీసీలు ఓట్లు కావాలి కానీ బీసీలు విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో ముందు ఉండడం బీసీ వ్యతిరేకులకు ఇష్టం లేదు అందుకే అందుకోసమే ఓటు ద్వారా వ్యతిరేకులకు ఎలక్షన్ టైం లో నోటా ద్వారా ద్వారా హక్కును కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన




నాగేశ్వరావు యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్, బీసీ యువజన సంఘం నాయకులు జానపాటి రవి రజక, గుండెపూరి సత్యనారాయణ రజక, బంటు సత్యచంద్ర ముదిరాజ్, చాకలి బాలయ్య, పిట్టల శ్రీనివాస్, ఘంటా రాంబాబు యాదవ్, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభలు

### కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆర్డీఓ రమణ రెడ్డి

దేవరకొండ అక్టోబర్ 10 వార్త మిర్రర్ :హైదరాబాదులోని శాంతి చక్రా లో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 11వ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 19వ తారీఖున హైదరాబాదులోని శాంతి చక్ర బిల్డింగ్ మూడో అంతస్తుల జరుగుతున్నందున ఈ యొక్క మహా సభలను దళిత సంఘాలు బహుజన సంఘాలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు విద్యార్థిని విద్యార్థులు సమావేశానికి హాజరై విజయవంతం చేయుటకు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర మహాసభ కరపత్రికను నల్గొండ జిల్లా దేవరకొండ ఆర్. డి.ఓ.రమణారెడ్డి. ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి. డా.బుర్రి వెంకన్న.చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా. బుర్రి వెంకన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మహత్తర సామాజిక స్వతంత్ర చట్టబద్ధత కలిగిన సమస్త అన్ని వర్గాల వారికి సమన్యాయం కోసం భారత రాజ్యాంగ హక్కుల సాధనకోసం కోసం పనిచేసే ఈ సామాజిక ఉద్యమ సమస్త ప్రజల హక్కుల రక్షణను కోరే మహత్తర కార్య కరపత్రాన్ని విడుదల చేయడం చాలా సంతోషకరమని, భారత రాజ్యాంగ హక్కులను ప్రతి పౌరునికి భారత రాజ్యాంగంలో కల్పించినటువంటి హక్కులను పరిరక్షించే మాత్ర శక్తి గల సుశిక్షితులైన దళ్ కార్యకర్తలతో నవ సమాజ నిర్మాణం కోసం పరితపించే స్వాతంత్ర సామాజిక ఉద్యమంగా భావించి ప్రతి పౌరుడు నడుం బిగించి భారత రాజ్యాంగం పరిరక్షించుకోవడం కోసం మహనీయుల ఆశయాలను



సాధించుట కోసం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అంబెడ్కర్ చేత స్థాపించిన బడిన మాత్ర ఉద్యమానికి మద్దతున్నిచ్చి, శక్తివంతమైన దళ్ నేతలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షిస్తూ తెలియజేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న తో పాటు నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదారి ప్రసాద్ పీఏ పల్లి మండల ఉపాధ్యక్షులు చేపూరి లక్ష్మయ్య కొత్త మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.